# కను మూత

గణేశ్ పాత్రో



"బ్రావ్! పెదబుగత గారికి దండాలు బాబ్! దండాలు...." రెండు చేతు లెత్తి దండం పెడుతూ చావిట్లోని కొచ్చాడు అప్పన్న.

ప్రయాణం చేసి అలిసి పోయినట్టు న్నాడు. అతను ముడిచిన గొడుగుకి అతనితో పాటే నడివయసు దాటిపోతోంది. గొడుగొక చేత మరో చేత ఏదో మూట పట్టుకుని నా ఎదురుగా విలబడ్డాడు విజం లాగా ధీమాగా!

"ఏంవోయ్ అప్పన్నా! చేన్నా ళ్ళకి...." పలకరించాన్నేను.

'చిత్తం!'' అంటూ ఏనాట-గొడుగు విదిలించి చెమట తుడుచుకోసాగాడు. "అబ్బబ్బ! దానమ్మ సిగ్గ సిరి కూనేరు బువ్వకి కెపాసిటీ నేదేటి. ఏవ్! ఎంత మందెక్కినా కుక్కేసినాడు! స్త్రాల కుక్కేసి వట్టు! ఒళ్లంతా సివ-సివ-సివ లాడి పోతున్నాది....''

"అలా అరుగు మీద కూర్చోవయ్యా ఫేవ్ తగుల్తాది గాలి'' అన్నాను.

"బావ్. అక్కర్లేదు బావ్! నిలబడుంటాను.''

"మీ వూళ్లో అంతా కులాసానా?''

"ఆఁ. అంతా కులాసేనండి! కులాసంటే యిదే మరి కులాసా! ఈవరంతా కులాసేగద బావ్? పెద్దమ్మకి యిజానగరం వమ్ముందమమకున్నాను— ఏటి యిది బావ్?....''

అప్పన్న మాట అప్పన్న నోట్లోనే వుంది. మా పెద్దమ్మాయికి ప్రసూన నాకోసం కాఫీ పట్టుకొస్తూ కనిపించింది.

"అదుగోటి పెద్దమ్మి! అమ్మే....'' పలకరించాడు.

"ఎవరది! అప్పన్నా?...'' అంది ప్రసూన.

అప్పన్న మురిసి పోయాడు. "ఓం తల్లీ! అప్పన్నగాడ్నే! అప్పన్నగాడ్నే! మా తల్లి బంగారం తెగ! మరేటి ఆ బాబు బొట్టేనా మరెవులా? నాకు పప్పు బువ్వకి ఎప్పుడు పిలిపించుతావమ్మీ?''

ఆ మాటకి ప్రసూన సిగ్గు పడి పోయింది.

"హావ్! హావ్! సిగ్గుపడి పోతన్నావే? మమ్మ పుట్టుక గోతన్నాది నాయమ్మ! ఎందుకమ్మలూ ఆంత సిగ్గు? ఆఁ! ఒంటి మీద లాగైనా నే సంట నా బుజాల మీద మవ్వెక్కి కూకుంటే విమ్ము మమారు ఏరు దాటించేసినామ పిల్లప్పుడు? అప్పుడు బాబూ....'' అని నావైపు తిరిగి, "నా పెడకాయ నుండి గుండిల్దాకా తడిపేసింది గాదూ అమ్మి?'' అని నవ్వి మళ్లా ప్రసూనవైపు చూసి "అప్పుడు నే తల్లీ యీ పిగ్గు?'' అనడిగాడు.

"ఛీ అప్పన్నా! ఎప్పుడొచ్చినా అదే వూసు.'' అంది నవ్వుతూ అమ్మాయి.

అప్పన్న కూడా నవ్వేసి "అమ్మలూ ఇవుగోటమ్మ కపిన్ని జొన్నపొత్తులు.... ఇవి మరిన్ని ఏరుసెనక్కాయలు. బాబుకి యిష్టమని మీ ముసిలమ్మ మూట గట్టింది. లోపల కొట్టుకెలిపో! ఈ పాలిమల్లా వొచ్చినప్పుడు నవిన్ని తెత్తాన్నే. ఈ తడవ కివి ఒట్టుకెల్లు తల్లే!'' అని తాను తెచ్చిన మూట అందించాడు.

అది తీసుకుని యింట్లో కెళ్ళింది ప్రసూన.

గావంచాతో నేల తుడుచుకుని చతికిల బడ్డాడు అప్పన్న. "హమ్మయ్య! కోదండరామా! అయోజ్యరామా! కోదండరామా! పట్టాభిరామా!....బాబూ మరేటి బాబూ యింతలు? సత్తింబాబు మల్లా సదువు కెలిపోనారేటి యిశాపట్నం? అతగాన్ని సూసి సేన్నాలయి పోయినాది నాయినా! ఇంకా ఎంత కాలం సదువుతాడండీ మా రాజు? ఆ బుద్దికి మెచ్చుకోవాల! ఆ ఒపిక్కి మెచ్చుకోవాల! మా తమ్ముడూ వున్నాడు. యెందుకు? ఆడికి బాబూ వూర్లోనే బడి పెట్టినారు గదా పెద్దోలకి సదువు సెప్పే బడి! వందలెట్టి సదువుకోమని తోలేత్తే యెదవకి ఒళ్లొంగింది కాదు. అసలు పుటకతోటే రావాల బావ్ ఏటంటారు? ఎద్దు నాగున్నోడికి సదువుకోమంటే ఏటి కాపు జాతిన పుట్టిన యెదవకి కాగునింతం రాయమంతే ఆడివల్ల ఔతాదా ఆడి బాబువల్ల ఔతాదంటావా? ఆడు బావ్? ఎంత బుర్ర తక్కువ యెదవో ఎరుగుమరా? యినండి! మొన్నీ మద్దిన మనూర్లో కొత్తగా కరంటు నైట్లు బిగిస్తున్నారు గదా? అ ఎలకటీర్ కరంటు మనుసులంతా ఆయాల మనూరొచ్చి తంబాలు ఒయిర్లు గట్రా ఫిటాపు జేస్తున్నారు. నాను, మా తమ్ముడు మరి కొందరం అల్లా మన కర్నాల సినబాబుటీ దుకానం అరుగు మీద కూకున్నాము....

"ఉన్నెట్టుండి మా తమ్ముడు గుబుక్కుమని నన్ను అడుగుతాడు గదా. 'బౌరన్నా! అల్లా ఎలకటీర్—యిశాపట్నం నుండి ఒత్తన్నాదంతావా, నేపోతే యిజానగరం నుంచొత్తందా?' అనడిగినాడు తండ్రీ!

"సూడండి ఆడి తెలివి! అక్కడె గదా తగు మనుసులు కూకున్నారు? ఆ పట్టపోలు కరంటు ఎలకటీర్ పన్లు సేత్తన్నారక్కడే! అలు గనక యిన్నారంటే? ఎంత అపర దిట్టి! నా పరువు పోదండీ? ఊర్లోని పెద్దరైతు ఎంకటప్పడికి తమ్ముడు ఈరేశుగాడు ఎలకటీర్ ఎలాగొత్తాదో ఎరగను! అని నవ్వుకోరండీ? అంచేతను ఎవలి సెవిని బడకుంట మెల్లిగ ఆడి సెవ్వులో కోంపన్నాను....

'ఓరి యెర్రెదవా! నోరుముయ్యి! ఎవులైనావిన్నారంటే సున్నగ పల్లెటూరి బిచ్చిగాడి పనుకోగలరు! ఎలకటేరీ ఇశాపట్నంనుండీ యిజానగరంనుంచి ఒత్తాదేటి! ఎలకటేరి అంటే అది మన కలకటేరు ఒగ్గుతాడు'' అని బోదపరిసినాను మరి.

• అప్పన్న చెప్పింది విని నవ్వకుండా ఉండలేకపోయాను నేను.

అదిచూసి అప్పన్నకూడా నవ్వేశాడు. "అది గది బాబూ ఆడితెలివి! మరి సూసుకోండి! అలాటి యెర్రి మా లోకంగాడు నాకు సెయ్యి సాయం బావ్! ఎలాగ సవ్వకున్నారు? సినేమూ మా పిక్కిరోడికి ఒళ్లు బాగునేదవి యవసాయం పన్లన్నీ తమ్ముడిమీద ఒగ్గిసినాను.... మా పిక్కిటోడు....''

అక్కడ పడిందొక పెద్ద పిడుగు!

అక్కడ సప్త సముద్రాలు హఠాత్తుగా కట్లు తెగాయ!

అమాయకమైన పాల వెల్లువలాంటి మనసులో బాధ కక్కి విషవర్షం అక్కడ మొదలయింది.

'పిక్కిరోడి' కథచెప్పాడు అప్పన్న!

ఏ కథకుడూ చెప్పలేనంత అందంగా! సులువుగా నేర్పుగా పరిమితమైన భాషతో ఒడుపు తెలియని సూటి భావ ప్రకటనలతో నాకు ఆశ్చర్యం వేసింది!

నిజంలో అంత ఇంద్రజాలం వుందని మొదటిసారి తెలిసింది. వెయ్యి కల్పిత ప్రబంధాలకంటే ఒక్క అనుభవించిన నిజం మనసుకి చేరువగా ప్రియంగాను వుంటుందనిపించింది!

"బాబూ! మా పిక్కిరోడు...." ఏడుపులో గుడ్లనీళ్ళు కుక్కుకోవడంలో ఆ కన్నీట తడిసిపోయిన కంఠం చావుకన్నా చల్లగా తాకింది నా చెవుల! "నచ్చిపోనాడు బాబూ!"అతి ప్రయాసమీద పూర్తి చేశాడు వాక్యం. ఒక్కసారుగా మనిషిలో ఏదో ఇరుకు బిగుతు బిరుకు ఏర్పడిపోయాయి.

"ఏంవిటి. చచ్చిపోయాడా!" ఉలికి పడి అడిగాను.

శక్తినంతా కూడదీసుకుని "ఆఁ" అన్నాడు. ఇక మరి ఏడుపు ఆపుకోలేక పోయాడు. ఏడుస్తునే చెప్పసాగాడు. "సచ్చిపోనాడండీ తండ్రీ సచ్చిపోనాడు! పిక్కిరోడంటే పిక్కిరోడు! సుక్కనాగ వుండేవోడు! అడ్ని తంవరు సూడ్నేదు గద బావ్?"

లేదని తల వూపాను.

"ఔను.ఎక్కడ సూత్తారు! అడుపుట్టి నాలుగు వారాలు నిండకుంట దేవుడ్లోకలిసి పోనాడు! అడ్ని మామైనా సరిగా సూసుకోడం పూర్తవకుంటా సచ్చిపోనా డెదవ! బావ్! మీరు సూడవలిసింది బావ్?....

"ఏడి కల్లు? అవేటికల్లా? కావే! అదుగో అల్లా ఎలకచేరీ దీపాలనండే! గచ్చకాయల్లాగా పుచ్చపువ్వుల్లాగ గంత లేసి కల్లు! ఎప్పుడూ నవ్వు మొకమే! ఏడిసెరగడు పిచ్చినా నాయన! సచ్చిపోయి ఇప్పు దేడిపిస్తున్నాడు మమ్మల్ని!...." అంటూ బొదబొదమని ఏడిచేయసాగాడు.

"ఊరుకో అప్పన్నా!...." అలాంటి సమయాల్లో ఏడిచేవాళ్ళని ఎలా ఆదరించాలో నాకు తెలియదు అలా అచేతనంగా కూర్చుండిపోయాను!

చివరికి అప్పన్న తన్నితానే సముదాయించుకుని వూరుకున్నాడు.

"ఎలా చచ్చిపోయాడు!" నెమ్మదిగా అడిగాను ఉండబట్టలేక.

"ఎలాగంటే ఏటి సెప్పమన్నారు? అది మా కరమ! అంతే! కాపోతే నల బయ్యేళ్ళప్పుడు ఇప్పుడు నాకు కొడుకు పుట్టడమేటి? అరవయ్యేళకి అగ్గిగండం లాగ! పుట్టనాదు. మరి పుట్టడు. మా వాంసెం నాతోటే అంతరించిపోద్దని సుబ్బరం ఆశొగ్గిసినాము గాదా? మా యాడదైతే ఒకిటే పోరు మరొంగుంట నెవర్నైనా మగనాలి తెచ్చు కిడుకోమని మనూరు మునసబు కూతురు నా మీద కన్నేసింది."

గండికొట్టిన చెరువులాగ గుండెలోని బరువంతా చెప్పుకోసాగాడు. నేను చెవులప్పగించి విన్నాను!

"కన్నేసింది గాని. శశీ! నా నెలాటోడ్నో తమకి తెల్దేటి? దేవుడు నాకు అన్యాయం సేసినాడని నేను నా పెల్లానికి అన్యాయం సెయ్యడం తప్పుగాదో? నా పెల్లంవల్ల పిల్లలులేదని నాను మరొత్తిని యిడుసున్నట్టే-నా వల్ల పిల్లలు పుట్టనేదని మా యాడది మరొకడితో నెగిసిపోతేనో? అది నాను సయింతునా? అలగే ఇదిమ్మా! నాది మగ మనసైతే దాంది ఆడ మనసు! అంచేతను- నా నొప్పుకోనేదు. ఏ పిక్కిరి పాపడైనా పెంచుకుందుము గాన్నాయే. అలాగా అవి సెప్పి దాన్ని సదిరీసినాను.

"హదుగో. అప్పుడు కడుపులబడ్డాడు బావ్....పడ్నాడా? యికను సూసుకోండి మా సంతోసం! మా యాడది ఎర్రెత్తి పోనాది. ఎంత పొంగిపోనాది. ఎంత ఉబ్బిపోనాము! బావ్! మా కాపుజాతిల ఒక ఆ సార ముందండే! ఇద్దరు నీళోసుకున్నా ఆడమనసులు గనక తారస బడితే ఒకలకొకలు దండాలు బెట్టుకుంతారు. ఒకమ్మ "దండమమ్మా!" అంతే. కొత్తగా నీళోసుకున్నమ్మ....సిగ్గు బడిపోయి 'దండమమ్మా' అనాల తిరగ! మా ఆడదైతే అందర్నీ పిలిసి-పిలిసి దండాలెట్టీసేదండీ! ముప్పయ్యారేళ ముసిల్దాయి గదా. పదారేళ పడుసునాగ చిత్రవిచిత్రాలయిపోయి సిగ్గుబడి పోయాదండి!

"పుట్టేసినాడు బావ్! బంగారం పనస పండునాగా పుట్నాడెదవ! అడి కల్లు.... అయితే పుట్టేసినాడా! ఊరంతా బీదా బిక్క అనకుంట తిళ్ళు సెప్పినాము.... వత్తినారాయన రొతం సేసినాము. ఆడబొట్టిలందరికీ గుడ్డలు కొన్నాను. బావలకి పుట్టిదేసి బియ్యం కట్నమిచ్చినాను. అడి బారసాల బావ్ అదొక పెల్లినాగ జరిపించీసినాను. బావ్! తంవరు రానేదెంచేతను బావ్?" ఉన్నట్టుండి నా మీద దండెత్తాడు.

"అప్పుడేదో కోర్టు పని తగిలింది అప్పన్నా!" తప్పించుకున్నాను.

"అదే మరి బండి పంపినాను గానీ ఒట్టి బండి తోలు కెలిపొచ్చినాదు యీరిగాడు. పోనీ అమ్మిన్లయినా పంపినారు కారని మా సెడ్డ యిసుక్కున్నాది మా యాడది!"




"సరేలే, యింతకీ నీ కొడుకు సంగతి చెప్పు."

"అదీ చెప్పడానికి మరేముంది గనక లెండి బావ్! ఏటి సెప్తనాను! అది బారసాల—మా గవంగ జరిపించినాను! అన్ని పేపోళ్ని పేరు బెట్టి కాడ దొరికి పోవాట మా రాజా! వాకు కొడుకు పుడితే తిరపద్దేవుడి పేరెడతానని మా పెద్దయ్య మొక్కుకున్నాడటండీ! గానీ సరి నానేమో సింగారమని కొట్టి పారిసినాను. ఎలాగా నా పేరు తిరపద్దేవుడే గదండీ ఎంక న్నయ్యా! అంచేతను నా కొడుక్కి సోగ్గా వుంటాది గదా అంజెప్పి నాగేశ్రావని బెట్నానండీ పేరు!....

"బెట్నాను నాకొడుకు సచ్చిపోనాడు, అంతా అయిపోనాది-ఇప్పుడ దెప్పుతాడు మా పెద్దయ్య! అంటాడు 'దేవుడి పేరు బెట్టమంటే బెట్నాడా? తీసకు పోనాడు మామకో!' అంతాడు!

"ఎంత అన్నాయం బావ్? మీరు సెప్పండి! పేరు బెట్టనేదని దేవుళ్ళు తీసేడ మేనా? అసలు బాబూ ఈ కాలం దేవు డండీ తిరపద్దేవుడు! అందుకే ఇలాంటి కుళ్ళు బుద్ధి! పేరైతే బెట్టనేన్న మాటే గానీ నా కొడుకు బతికున్నన్నాళ్ళూ ఆడ్ని చూసినప్పుడల్లా ఆ దేవుడ్నే తనుసుకునే వోర్ని గాదా మనుసులో? ఇప్పుడో ఆ దేవుడి పటం సూసినప్పుడల్ల నా సచ్చి పోయిన కొడుకుని తలుసుకుంతన్నాను. 'ఎంత పని సేసినావురా దేవుడా? మొకం ఎంతా వట్టినామాలెట్టుకోని కన్నూ ఆపదక-అవసారం నెంపలేసుకుంటాను - కళ్లు అవతక మువ్వావని పేసావు. నా కొడుకు అవడితే తిమకెల్లడానికి బస్సైపట్టునా? ఆడికళ్లు సూసినావా?'.... బావ్ ఆడికళ్లంటే కళ్లనకండి బావ్!" దేవుడితో దెబ్బలాడు తున్న అప్పన్నకి మళ్ళా కొడుకు కళ్ళు గుర్తుకొచ్చి గోడుమన్నాడు.

తేరుకుని మళ్ళా ప్రారంభించాడు.

"సచ్చిపోనాడు! అయితేటి? పేరు నెపం! గానీ పేరువల్ల సచ్చిపోతాడేటి ఎక్కడైనా? ఊష్టం తగిలింది బావ్!"

"ఏంటది!" అర్థం కాక అడిగాను.

"ఊష్టం బావ్ అదే జెరం! జెరం!"

"జ్వరమా?"

"మరే బావ్! ఆడు యెదవ మూడు వారాలోడికి ఊష్టమేటి సెప్పండి? అదంతా దిష్టి బావ్! మా గొప్ప దిష్టి తగిలేసింది. అంత ఊష్టంలోనూ కళ్లు తప-తప-తప లాడించుకొని ఒచ్చినోళ్ళి పోయినోళ్ళి ఒచ్చినోళ్ళి పోయినోళ్ళి-ఒకటే సూసండీ గుడ్లు దిప్పుకోని!

"అడి కళ్లు సూడ్రా అంటే 'అడి కళ్లు సూడ్రా' అనుకోని ఊర్లోని జన మంతా దిష్టెటిసినారు!

"ఊష్టం నావయిపోయింది. ఒల్లు సెనంలాగ పేలిపోయినాది. మా మంతా బెంగలెట్టేసుకున్నాము. మాయాడది తిండి ముట్టనేదు. పోలేరమ్మకి మేకపోతు ఏయి స్తానని, అంకాలమ్మకి జాతర సొంత కర్చుమీద సేయిస్తానని దండాలెట్టు న్నాను.

"గానీ ఎట్టుకుంతుంతే నావై పోత న్నాది. బాబూ జెరం! ఏటి సెయ్యాల? నాకు కాలూ సెయ్యీ ఆడింది కాదు! అదుగో అప్పుడేమో మళ్లా మా పెద్ద న్నొచ్చి. 'గాలి గొట్టింది మంతరం ఏయించాల మంతరగాడ్ని పిలిపించ' మన్నాడు.

"బాబూ ఆయేళ అలాటిది మరి? ఎవుడు ఏటి సెయ్యమంటే అది సేసి య్యాల గావాల అనిపిస్తాదండీ! పరిగె ట్నాను జియ్యమ్మొలను! జియ్యమ్మొల వంటే తమకి తెలీదేటి? మార్కొండ పుట్టికి మూడు కోసులు దూరం!.... అక్కడున్నాడట మంతరగాడు!....

"ఎండ మండిపోతంటే. సందేల దెయ్యాల్తిరిగే మజ్జానమప్పుడు—అప్పు డ్నాకు ఎండ తెలుస్తాదా? దెయ్యాలైనా స్తాయా? పరిగెట్నాను, మంతరగాడికాడికి

పరిగెట్నాను. పరిగెట్టుకెళ్లి సెప్పినాను:

''అంతేనండీ!''

''ఇలగున్నాదవి. గుంటడికి మంతర మెయ్యాలనీ సెప్పినానండి. పెడీమని నా బుగ్గమీద నెంవకాయ కొట్టినాడు మంత్రర గాడు!....''

''నాను గచ్చుమనిపోయాను!''

నా కొడుక్కి పేనాలంటివి కొచ్చింది. మంతర మేయించుమని మనివి సేసు కుంటే. ఇతగాడేటి మనిసా పసువా? కొడతాడేటి? తప్పు సేసిగాటాడ్నానా? తిట్నానా? దీవించినానా? నాకు పిర్రెత్తు కొచ్చి ఇక ఎర్రెత్తిపోబోతన్నానసేసరికి ఆ పక్కనున్న మనిసొకాయన నన్ను పిలిసి సెప్పినాడండీ!....

''అదే మంతరమండి! పెంపకాయ మంత్రం!....''

నువ్వెలిపో! ఇంటి కెల్లేసరికి మీ వోడికి ఉష్ణం తగ్గిపోతది, తగ్గకపోతే మల్లా రేపు ఇదే యేలకిరా! మల్లా నెంప కాయ మంతర మేస్తారు! అలాగ వరాస్పగా మూడ్రోజులు మంతర మేయించితే జబ్బు ఒగ్గిస్తాది. అని సెప్పినాడత గాడు.... ....

''మా బాగుం'' అనుకోని ఎనక్కి ఎలిపొచ్చినాను....''

''పాముకీ బుట్టకీ అలాటి మంత్ర మేస్తారని యిన్నానుగానీ జెరంకి, జబ్బుకి కూడా ఏస్తారని నాకు తెల్దు! బాబూ! కల్లు తిరిగిపోనాయి. ఆకలిమీదున్నానా? గానీ ఎటిసేద్దును! నా కొడుక్కోసం? అదే మరొక తడవైతేనా, ఆ మంత్రగాడికి ఒక వరస మంత్రాలేసేసి సూపకపోదునా? గానీ మరి మంత్రం గవాక పల్లిక ఎలి పొచ్చినాను!....''

''ఉష్ణం తగ్గనేదండీ!

''రెండోరోజు ఎలాగను జియమ్మొల స! మల్లా అతగాను నెంపకాయ మంతర మేసినాడు!గానీ ఉష్ణం తగ్గనేదింకన్ను!''

'తగ్గనేదు సరిగదా - పాలు తాగడం మానీసినాడు, ఏడుపు మానీసినాడు. మూల గడం మానీసినాడు. ఉలకనేదు! బొమ్మ లాగ మంచంమీద తొంగోయినాడు. 'ఆ కల్లూ గాత్తరం అలాగే యిప్పుకోనీ సూసీ నోడు బావ్! బాబా! అడి కల్లంటే కల్లి గావండీ కలవపువ్వుల్లు....

'అయితే అలాగ్గా కల్లు తేలేస్సినాడా! ఒల్లు పేలిపోతున్నదా? మనూరు ''యెల్తు సెంటరు' వుంది గదండీ! అక్కడి కొట్టు కెల్లి సూపించమన్నాడు మునసబు. ఆ యెల్తు చెంటర్లో మందులు మనూర్లో ఎవడూ పుచ్చుకోడు బావ్? అందల పని చేసే డాకిటేరు బావే పుచ్చుకుంతాడట. నేకపోతే అమ్మేసుకుంతాడు గావాల మరేటి సేత్తాడు ఎవుడికీ అక్కర్నేకపోతే? అంచేత పోనీ అవెందు కల వొగ్గియ్యాల అని పిల్లడ్ని తీసుకొని బయలెల్ల బోయి నాను ...

'గానీ మా పెద్దయ్యనేరా పుల్లారుబుడ్డి గాడు అడ్డేసినాడండి. 'శాత్! ఎల్లొద్దు. రొండు మంతరాలైనాయి. మూడో మంతరం పూర్తవ్వాల' అంతాడు! మల్లా అంటాడు గదా, 'ఏటి గుంటడు సచ్చి పోనాడా యేటి?' అంతాడు!

'అలగొచ్చును బావ్? గుంటడు సచ్చి పోతే మరి యెల్తు చెంటరు కేల? ఏకంగా ఇంటిల్లిపాదీ ఏట్లోకెల్లి పడిపోమా?

'ఆ మూడో రోజు మంతర మేయించి నాము! గానీ ఒగ్గనేదు జెరం. ఒల్లు మరింత యేడెక్కి పోనాది పిచ్చేదవకి. ఒగ్గనేదని సెప్తే అయిదో రోజు సూద మన్నాడు మంతరగాడు. అనేక ఏడో రోజు సూస్తుమన్నాడు. ఇదేటి బావ్? ఒక పక్క పిల్లడు మన్నగ నుసుమై పోతుంటే ఏడో రోజు, పదమూడో రోజని సెప్పి-రోజులు నెక్కెట్టుకోని ఎంతకాలం సూడగలమండి?

''మరి నావల్ల గాక పిల్లడ్ని తీసుకెల్లి యెల్తు చెంటర్లో డాకిటేరుబాబుకి సూపించి అందల సేరిపించేసినాము.

''అప్పుడు మా పెద్దయ్య మల్లా అంతాడు గదా, 'ఓరి ముదనష్టపు సచ్చి నోడా! మంత్రగాడి మాట యినిపించు కున్నావు కావు గదా? ఇంగిలీసు మందులు ఇప్పించుతన్నావు గదా దొరబాబువి?.... సచ్చిపోతాడ్నే నీ కొడుకు!' - అనీసినా డండీ! అంత మాట అనొచ్చునా?

''ఇప్పుడు సచ్చిపోనాడు సూడండి మరి!

''ఎలకటీర్ బల్బుల్లాటి కల్లు మరి డీలగవు గదండీ!

''ఆస్పత్రిల జేర్పించిన మూడ్నాలకే సచ్చిపోనాడు.

''గానీ బావ్, అదేం సిత్రమో, సేర్పించిన రోజున బాగున్నాడు కొడుకు! పొద్దుగేలకి జెరం గిరం పూరాగ తిప్పింది. మల్లా పిల్లడు మర్నాటిసరికి నవ్వుతండు. కల్లు దిప్పుకోని ఆసపత్రికొచ్చిన జన మందర్నీ,సూపి నోళంతా ఎంత ముచ్చపై పోయినోరు?

''ఆ కిరస్తానీ నరసమ్మయితే మరిన్ను బావ్! బుల్లి యెదవ, బుచ్చి యెదవ! ఆడి సేతివేళ్ళు సూడు దర్మామీటర్ల నాగ! ఆడి కల్లు గుడ్లు సూడు ఇండీషను బుడ్లు నాగు న్నాయి!' అని గొప్ప సొప్పయిపోయి ముద్దులాడీసీదండి!

''ఆ కల్లు గుడ్లు అంత పని సేస్సి నాయి.

''ఆ కాడకీ ఆళమ్మ సెప్పింది. నాను సెప్పినాను: 'నాయనా! తొంగోరో! పల్లిక కళ్ళు మూసుకు తొంగో! అలగ సూడకు. సూసినోలంతా దిష్టి బెట్టిస్తారు' అని సెప్తే యింతాడేటి? `బలాత్కారంగ సేతుల్తోటి రెండు కల్లు రెప్పలు మూస్పినా సరే—

''నాలుగు పుట్లు నారైతే ఎక్కడి తొక్కిడే! దండాపి సీతిగాడికి పురమా మల్లా టింగురంగా మొగ్గనాగ ఇప్పీసీ

నోడు రెప్పలు! అవి రెప్పలం  ా వండీ! మొగిలిపువ్వు రెక్కలండీ!

"అయిందా బావ్? బాగు పడ్డాడను కున్నాము. బతికిస్తాడనుకున్నా  ం. పోలే రమ్మకి మేకపోతు బేరమాడి  ు  సినాము. అదు పుట్టిన తరవాత తొలిసారి  ఆయాల పొలాని కెల్నామ—బావ్. వపసేను నువ్వగ పురుగు తీపిసిండ  డీ...." అప్పన్నకి పొలం వంగతి గుర్తొచ్చింది. కొడుకు వంగతి వదిలేసి  గోగునార గురించి ప్రారంభించాడు.

"వాఁగు పుల్లు వారైతే ఎక్కడి తొక్కిడే! దండాసి పీతిగాడి పురమా యించిావు. ఊరేయింపు! మువ్వయి రూపాయలకి! బాబూ ఈ యేడ జనపనార దర ఎలాగుంతాదంతారు?"

"ముందు నీ కొడుకు సం  తి చెప్ప వయ్యా!" విసుక్కున్నాను.

"అఁ....అది. మరి సెప్పి  ప్పెండి! అయిందా బావ్? ఆయాల పొలాని కెల్నాము! తిరిగొచ్చి నూతును  దా పిల్లడు రగతం వమనం  జేయి  కున్నాడు! రగతం బాబూ! అంతా యింత  న్నా? అడి కింద పరిపిన బొంతల్లా అదే  ఆళమ్మ పీకంతా అదే! నరసమ్మ జ  ప్పా అంతా అదే! రగతం బాబూ కక్కి  కున్నాడు!

"కల్లు దిరిగిపోనా  నాకు

"ఆయాల డాకిటీరుబాబు  డు. అత్తా రింటి కెల్లిపోనాడట!

"అవలు అతగాదెప్పుడ  అక్క డుందరు బావ్! అదే మా కొం  దీస్పింది. అతగాడ్నేడు! మందులు నే  ! అదేదో ఇంజీసవిచ్చారు. ఇసమించి పోయింది. ఇరుగుడివ్వాలంటే డాకిటీరు  బు నేడు! పరవమ్మ గాఁగాఁ ఐపోయినా. ఆయమ్మ ఎంత సేతులు పిసుక్కుంటె మాత్రం వల్లవుతాదేటి?

"దేముడిమీదబార మేసి ఒ  సినామండీ!

"గుంటడు రగతం వ  నం జేస్సి ఆలమ్మకాడ పాలు తాగినా  . సేన్నాళ తరవాత పిల్లలు పాలు తాగక  దని గొప్ప వర్గాబడి పోవాం! కడుపు  ండా తాగేసు పాలు!

"తాగిసి మల్లా కల్లు గవ  కాయల్నాగ సేసుకోని మాత్తున్నాడు.

"ఈ  సారి మమ్మల్ని సూపునేదు బావ్! ఆ  టో మన కంటికి ఆపడనివి సూత్తున్నా  సూపినాడు! నాకు బయ మేస్పింది!'

"ఓరి  ల్లు మూసుకోరా యదవా!" అని కోం  న్నానండీ!....

"అం  !"

"మరే  మా అయ్యకి ఇపిగించడం" అనుకున్నా  కో ఏటో-పిన్న పికిలింపునాటి సప్పుడు  స్పి కల్లు మూసీసినాడు!

"ఓరి  చ్చి వెధవా; నీకు దిష్టి తగు లాదిరా  యనా! కల్లు మూసుకో!" అని సెప్పిన  ాట నిజమేగాని బావ్! నా మాటమీద  అంత గురి బెడతాడని కల గన్నానా! అలాగ మరి ఎప్పటికీ యిప్ప కుంటా  ల్లు మూసీసుకుంతాడని ఎరి గుంతే వ  సుకోమందునా బాబూ?"

"ఒద్దు! ఒద్దొరే కల్లు ముయ్యకు! సుక్కల్లా  గ. సూరి చంద్రుల్నాగ, ఎప్పుడూ కల్లు యిప్పుకోనే వుండు! ముయ్యకు కల్లు ముయ్యకు నాయనా...." అని బతి  ాలుకుండీవోడ్నీ గానా?...."

మరో  ారు గుండె తెగింది.

కరుడ  దీరా ఏడవాడు అప్పన్న!

అలా చాలాసేపు మ్లానమైన వాతా వరణంలో ఇద్దరం గడిపాము. నాకు ఇంట్లోను  డి స్నానానికి రమ్మని పిలుపు వినపడిం  .

"మ  అది బావ్ సంగతి!" లేచినిల బడ్డాడు  అప్పన్న. గుడ్డ దులిపి భుజాన వేసుకు నా  డు.

"అ  చేతను ఇంతకాలమూ తమ దర్సెనం సేసుకోనే పో  వా ను. పంట పోనా  ి. నా వొల్లుకూడా అంత బాగు నేదు!..."

"అ  లియ్యాల తమకాడికి రాకపోదును గానండీ. అసలు నా వొచ్చినపని మరొక టుందం  ! ఆ డాకిటేరుమీద ఫిర్యాదీ సేస్తాను బావ్! నా కొడుకుని అదే తీసీసి నారు గ  నా? ఆడివల్లగాదా యింత ఇంత సెడిపో  ను?...."

"నె  కి గవరమెంటోళ్ళిచ్చిన జీతం అందుక  ని, మన వూర్లోని జనం అప్ప నంగా  ాలంటే పాలు, కూరగాయలంటే కూరగ  యలు, పప్పులు దినుసులు. ఏవి కావాలనంటే ఆనిస్తారు గదా! ఆయన్నీ తీసుకోని ఊర్ని కనిపెట్టుకోని వుండక, అత్తోరింటికి ఎల్లిపోతాడా డాకిటేరు? మా డబ్బు తిని మాకే అన్నాయం సేత్తాడా? మా యేలు తీసి. మా కంట్లోనే పొడుత్తా డండీ!"

"ఆ డాకిటేర్ని పీకి పారీసి కొత్త డాకిటేర్ని ఏయించుతాడో- నేపోతే పూరాగ మనూర్లో ఆసపత్రి పీకి పారే యించి మంతాడో ఎల్లి అడుగుతాను! అఁ నాకు బయ్యమేమిటండీ? ఆ కలకిటీర్నే అడుగుతానండీ!"

"ఏటి, ఊర్లోకి ఎలకటేరి ఒగ్గేస్తే సరిపోనాదేటండీ!

"నేదు!"

"ఊర్లోని అసలు సీకటి పోగొట్టాలి!"

"అసలు ఎల్తురు యేలితించాలి!"

"అద్దది సేతనౌతాదో నేదో అతగాన్నే అడుగుతా నెల్లి!"

మరి ఆవేశపడిపోయి లేచి గొడుగు తీసుకున్నాడు చేతులోకి.

అతని ఆవేశానికి నా దగ్గర జవాబు లేదు.

"మరెల్తాను బావ్! మల్లీ పున్నమికి తమ దర్సెనం సేసుకుంతాను. అమ్మగారు వంటపనిలో వున్నట్టుగున్నారు. నా నెల్లి పోనానని సెప్పండి! దండాలు బాబూ! దయుంచండి!"

దండంపెట్టి వెళ్ళిపోయాడు అప్పన్న.

అతను కలక్టరేటుకి వెళతాడా?

కలెక్టరుతో మాట్లాడతాడా?

మాట్లాడితే అతన్ని పిచ్చాసుపత్రికి పంపిస్తారు.

లేదా జైలుకైనా పంపించగలరు.

హెల్త్ సెంటర్లో డాక్టరుకి ఇలా జరిగిందనికూడా తెలియక పోవచ్చును.

అప్పన్నబాధ అర్థంకావడానికి ముఖ్యంగా అప్పన్న భాష ఎవరికీ అర్థంకాదు!

"నాన్నగారూ స్నానానికి!" ప్రసూన కంఠం!

మళ్ళా పిలుపు వినిపించింది.

లేచి వెళ్ళాను.